31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
ఆదివారం, సెప్టెంబర్ 20, 2026 పేజీలు : 8

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాలు నిర్వహించాలి
- శాంతియుతంగా శోభాయాత్రలు నిర్వహించాలి
- భక్తులు, నిర్వాహకులు అధికారులకు సహకరించాలి
- జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 19:** భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాలు నిర్వహించాలని, శాంతియుతంగా -మిగతా 2లో

## భూభారతి రీసర్వే
# విజయవంతానికి ఇన్నోవేటివ్‌గా పనిచేయాలి

- రైతులతో నిత్యం మమేకమయ్యే వ్యవసాయ అధికారులు వారిని చైతన్యపరచాలి
- రైతులు స్వచ్ఛందంగా పాల్గొనేలా ప్రోత్సహించాలి
- రీసర్వేలో వ్యవసాయ అధికారుల పాత్ర కీలకం
- ఆయిల్‌పామ్ సాగులో కరీంనగర్‌ను ఆదర్శంగా నిలపాలి
- కలెక్టర్ చిత్రా మిశ్రా



**చురకలు ప్రతినిధి కరీంనగర్, సెప్టెంబర్ 19:** భూభారతి రీసర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు వినూత్న ఆలోచనలతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులతో వ్యవసాయ అధికారులకు నిత్య సంబంధం ఉంటుందని, ఈ అనుబంధాన్ని సద్వినియోగం చేసుకుని రైతులను చైతన్యపరిచి రీసర్వేకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా చేయాలని అన్నారు. శనివారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారు లకు నిర్వహించిన అవగాహన, శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు.

**రైతులకు అవగాహన కల్పించాలి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రీసర్వేలో వ్యవసాయ అధికారులు క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో రీసర్వే జరుగుతున్న సమయంలో రైతులకు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేయాలని అన్నారు. రెవెన్యూ బృందాలు, సర్వేయర్లతో సమన్వయం చేసుకుంటూ రీసర్వే సజావుగా సాగేలా సహకరించాలని ఆదేశించారు. కరీంనగర్ జిల్లాలో మొత్తం 70 గ్రామాల్లో రీసర్వే చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండగా, ప్రస్తుతం 16 గ్రామాల్లో రీసర్వే కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లతో వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియ విజయవంతానికి కృషి చేయాలన్నారు.

**వినూత్న ఆలోచనలతో ముందుకు..**

రీసర్వేను నిర్ణీత లక్ష్యంతో పూర్తి చేసేందుకు అధికారులు సంప్రదాయ విధానాలకే పరిమితం కాకుండా వినూత్న పద్ధతులను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ రీసర్వే ఉద్దేశం, ప్రయోజనాలను వివరించి వారి భాగస్వామ్యాన్ని పెంచాలని సూచిం చారు.

**ఆయిల్‌పామ్‌లో కరీంనగర్ ఆదర్శం కావాలి.**

ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో కరీంనగర్ జిల్లాను ఆదర్శంగా నిలిపేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలను విస్తృతంగా వివరించి, మరింత మంది రైతులు సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. సైదాపూర్, చిగురుమామిడి మండలాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారని, ఆయా మండలాల్లోని అధికారులు రైతులకు అవసరమైన అవగాహన కల్పిస్తూ సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. శాఖల మధ్య సమన్వయం అవసరం వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ఉద్యానవన శాఖ అధికారులు మండల స్థాయి అధికారులతో -మిగతా 2లో

## రేవంత్ రెడ్డివి డైవర్షన్ పాలిటిక్స్



- హైకోర్టు తీర్పు రేవంత్‌కు చెంపపెట్టు
- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 19:** పాలన చేతగాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, హైకోర్టు తీర్పు రేవంత్ కు చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి అన్నారు. పార్టీ ఫిరాయింపుల సూత్రధారి అయిన రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదని విమర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో దుర్భిక్ష పరిస్థితుల్లో రైతులకు నీరు ఎలా అందించాలో ఆలోచించకుండా రేవంత్ డైవర్షన్ చేస్తున్నారన్నారు. అన్నారం, సుందిళ్ల పంప్ హౌస్ లు రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోవచ్చని ఎన్డీఎస్ఏ పేర్కొందన్నారు. తెలంగాణను కరువు నుండి కాపాడే అవకాశం ఉన్నా, కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీరిస్తే కేసీఆర్ కు పేరు వస్తుందని భేషజాలకు పోయి పంప్ ఆన్ చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్ విద్యుత్ ఉత్పత్తిని నాలుగింతలు పెంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇచ్చారని, రేవంత్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రధాన ప్రతిపక్షం లేకుండా అసెంబ్లీ నడిపి రైతులను ఆదుకోవాలనే తీర్మానం చేయలేదన్నారు. దానం నాగేందర్ పై వేటు పడబోతుందని ముందే ఊహించామని, ఒక పార్టీ బీ ఫారం పై గెలిచి మరో పార్టీ బీ ఫారం పై పోటీ చేసిన నాగేందర్ పై వేటు చర్చకు రాకుండా కేసీఆర్ భూములపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్ కు కిలోమీటర్ దూరంలో భూమి కబ్జా చేశారంటూ -మిగతా 2లో

# పట్టణంలో వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

- రామాజిపేట్, మైతాపూర్ బ్రిడ్జి రోడ్డు పనులు చేపడతాం
- ఉచిత విద్యుత్తుకు రాయికల్ కు రూ.11.70 కోట్లు
- రూ.30 లక్షలతో నాలుగు డీటీఆర్‌ల ఏర్పాటు
- రాయికల్ పట్టణ మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ
- ఎమ్మెల్యే సంజయ్



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 19:** రాయికల్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న లో-వోల్టేజీ సమస్య కు శాశ్వత పరిష్కారం కోసం రూ. 30 లక్షల వ్యయంతో నాలుగు డీటీఆర్‌లు (డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు) ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని రామజిపేట్ రోడ్డం వద్ద ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. రాయికల్ మండలంలో గృహజ్యోతి పథకం అమలుకు సుమారు రూ. 11.70 కోట్ల వరకు నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ కోసం అవసరమైన డీడీ చెల్లించిన వారికి విద్యుత్ లైన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని, రాష్ట్రంలో విద్యుత్ -మిగతా 2లో

## అల్ఫోర్స్‌లో అభయ ఫౌండేషన్ సహకారంతో భవితపై విస్తృత అవగాహన



**చురకలు విలేఖరి, కరీంనగర్, సెప్టెంబర్, 19:** లివిద్యార్థులు తప్పని సరిగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడమే కాకుండా వాటిని సాధించే దిశగా కృషి చేయాలని మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని -మిగతా 2లో



## కన్నాపూర్‌లో పోషణ మాసం



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 19:** జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాన్ని సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించి, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారం వల్ల శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ ద్వారా అందుతున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, గ్రామ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కన్నాపూర్‌లో స్వచ్ఛతా కార్యక్రమం



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 19:** జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్‌లో స్వచ్ఛతా సేవ-2026లో భాగంగా శనివారం ప్లాస్టిక్ నిషేధం, చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్పందించిన జిల్లా యంత్రాంగం

**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 19:** జర్నలిస్టులను గ్రామ పంచాయతీ సమావేశాలకు అనుమతించాలని కోరుతూ తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఈనెల 7న కలెక్టర్ ప్రజావాణిలో ఇచ్చిన వినతిపై జిల్లా యంత్రాంగం స్పందించింది. కలెక్టర్ సూచనల మేరకు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం సెప్టెంబర్ 15న ప్రత్యేక సర్క్యులర్ జారీ చేసింది. జిల్లాలోని 3 డివిజనల్ పంచాయతీ అధికారులు, 20 మండల పంచాయతీ అధికారులు, 385 గ్రామ పంచాయతీల కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామ సభలు, పాలకవర్గ సమావేశాలు, ఇతర అధికారిక సమావేశాలకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను అనుమతించాలని, పారదర్శకంగా సమావేశాలు నిర్వహించి మినిట్స్, తీర్మానాలను నమోదు చేయాలని సూచించారు. అవసరమైన చోట సీసీటీవీ, ఆడియో-వీడియో రికార్డింగ్, పోలీస్ భద్రత, అనధికార ప్రవేశ నియంత్రణపై మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రజావాణి వినతిపై స్పందించి సర్క్యులర్ జారీ చేసిన కలెక్టర్, ఉన్నతాధికారులకు చుక్క గంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## భూభారతి రీసర్వే

**మొదటి పేజీ తరువాయి....** సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రీసర్వే ప్రక్రియలో వసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పాల్గొని రెవెన్యూ బృందాలు, సర్వేయర్లకు సహకరిచాలని అన్నారు. అదే విధంగా ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు రైతులకు నిరంతరం మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ). శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కిషన్‌రావు, ఆయిల్‌ఫెడ్ జిల్లా మేనేజర్ రోహిత్ చింతల, ఏడీఏలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డివి డైవర్షన్ పాలిటిక్స్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 19: పాలన చేతగాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, హైకోర్టు తీర్పు రేవంత్ కు చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి అన్నారు. పార్టీ ఫిరాయింపుల సూత్రధారి అయిన రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదని విమర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో దుర్భిక్ష పరిస్థితుల్లో రైతులకు నీరు ఎలా అందించాలో ఆలోచించకుండా రేవంత్ డైవర్షన్ చేస్తున్నారన్నారు. అన్నారం, సుందిళ్ల పంప్ హౌస్ లు రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోవచ్చని ఎన్డీఎస్ఏ పేర్కొందన్నారు. తెలంగాణను కరువు నుండి కాపాడే అవకాశం ఉన్నా, కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీరిస్తే కేసీఆర్ కు పేరు వస్తుందని భేషజాలకు పోయి పంప్ ఆన్ చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్ విద్యుత్ ఉత్పత్తిని నాలుగింతలు పెంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇచ్చారని, రేవంత్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రధాన ప్రతిపక్షం లేకుండా అసెంబ్లీ నడిపి రైతులను ఆదుకోవాలనే తీర్మానం చేయలేదన్నారు. దానం నాగేందర్ పై వేటు పడబోతుందని ముందే ఊహించామని, ఒక పార్టీ బీ ఫారం పై గెలిచి మరో పార్టీ బీ ఫారం పై పోటీ చేసిన నాగేందర్ పై వేటు చర్చకు రాకుండా కేసీఆర్ భూములపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్ కు కిలోమీటర్ దూరంలో భూమి కబ్జా చేశారంటూ కుట్రపూరితంగా బట్ట కాల్చి మీదేస్తున్నారన్నారు. కేసీఆర్ కు ఉన్నది 67 ఎకరాలు మాత్రమేనని, రేవంత్ కుటుంబానికి వందల ఎకరాలు ఉన్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 200 మంది దళితులకు అసైన్డ్ భూములు ఇచ్చారని, వారికి పాస్ బుక్ లు, విద్యుత్ కనెక్షన్, రైతు బంధు వస్తున్నాయన్నారు. ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యం చెందారని, పార్టీ ఫిరాయింపులకు స్క్రీన్ ప్లే, డైరెక్షన్ అంతా రేవంత్ రెడ్డే అని, అర్ధరాత్రి కండువాలు కప్పుతారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీకి గౌరవం ఉంటే రేవంత్ ను తొలగించాలని, కొండా సురేఖను కూతురు వ్యాఖ్యలకు తొలగించారని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన రేవంత్ నైతికంగా పదవిలో ఉండకూడదన్నారు. రేవంత్ కు ఎద్దు తెలియదు, ఎవుసం తెలియదని, తాను రైతును కాదు భూముల బేరగాన్ని అని స్వయంగా చెప్పారన్నారు. ఎల్ నినో నుండి రైతులను కాపాడేందుకు కన్నెపల్లి నుండి నీరు తరలించి, నిర్దిష్ట సమయంలో విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దావ వసంత సురేష్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలులో రేవంత్ వైఫల్యం చెంది కేసీఆర్ పై బురద జల్లుతున్నారని, కేసీఆర్ అంటే భయంతో సోషల్ మీడియాలో చిన్న పోస్ట్ చేసినా అరెస్టు చేయిస్తున్నారన్నారు. వెయ్యి ఎకరాలు అని చెప్పి అసెంబ్లీ సాక్షిగా 67 ఎకరాలు అన్నారని, చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్ అని, పాలన చేతగాకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# పట్టణంలో వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

**మొదటి పేజీ తరువాయి....** డిమాండ్ పీక్ స్థాయికి చేరినప్పటికీ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్ అందించేందుకు 14 రూపాయలకు యూనిట్ చొప్పున ప్రభుత్వం విద్యుత్‌ను కొనుగోలు చేస్తూ రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్‌తో పాటు రుణమాఫీ, రైతుభరోసా తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. 2026 సెప్టెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, మహిళల ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.12,385 కోట్ల మేర ప్రయాణ ఖర్చు ఆదా అయిందని తెలిపింది అన్నారు.రాయికల్ పట్టణ, మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మైతాపూర్--రామాజీపేట బ్రిడ్జి పనులు పూర్తి చేశామని, మిగిలిన అప్రోచ్ రోడ్డు పనులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు.గతంలో సీనియర్ నాయకులు రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పూర్తి కాలేని బ్రిడ్జి పనులను పూర్తి చేస్తామని అన్నారు .బోర్నపల్లి బ్రిడ్జికి నిధులు తానే కేటాయించానని చెప్పుకునే సీనియర్ నాయకులు బోర్నపల్లి--రేచపల్లి--తాట్లవాయి ప్రాంతాలకు సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ ఎందుకు ఇప్పించలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు.గతంలో మంజూరైన అభివృద్ధి పనులను పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు ఇప్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, దీంతో కొత్త అభివృద్ధి పనులను కూడా ప్రారంభించేందుకు అవకాశం ఏర్పడుతోందన్నారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా రాయికల్ పట్టణ, మండల అభివృద్ధి మాత్రం ఆగదని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ రాయికల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. రాజకీయాలు ఎన్నికల వరకే అని అభివృద్ది నిరంతర ప్రక్రియ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచ్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో అభయ ఫౌండేషన్ సహకారంతో..

**మొదటి పేజీ తరువాయి...** తద్వారా సమాజంలో ప్రత్యేకమైనటువంటి స్థానాన్ని కైవసం చేసుకుంటారని మరియు గుర్తించబడతారని లిఅల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు, ఎస్ బాలచంద్ర గారు,అభయ ఫౌండేషన్ చైర్మన్, పల్లవి,అభయ ఫౌండేషన్ స్పీకర్, డాక్టర్ కే.అమర్నాథ్ గారు, ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు, సిఏ.ఎం హరీష్ బాబు గారు, స్వదేశీ జాగరన్ మంచ్ రాష్ట్ర అధ్యక్షు లతో స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి "భవిత" అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా తల్లి దండ్రుల యొక్క మార్గదర్శకాలను పాటించాలని మరియు గురువులు బోధించినటువంటి విషయాలను నిర్లక్ష్యం చేయకుండా సాధన చేసి వివిధ పోటీ పరీక్షలకు హాజరై ప్రతిభను చాటి ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని వారు చెప్పారు. చాలామంది విద్యార్థు లకు భద్రత పట్ల అవగాహన లేకపోవడం వలన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వాళ్ళు చెప్పారు. సంస్థల్లో విద్యార్థులకు భయం తొలగించడానికి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వారు చెప్పారు. అభయ ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి వృషి చాలా అభినందనీయమని మరియు వారిలో కలిగిన టువంటి నిపుణులచేబు కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని వారు చెప్పారు మంచి వారు మాట్లాడుతూ విద్యాసంస్థల్లో భద్రత అనేది చాలా తప్పనిసరి అని మరియు భద్రతను అవలంబించడానికి అనేక మార్గాలు ఉన్నాయని మరియు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**మొదటి పేజీ తరువాయి...** శోభాయాత్ర లు నిర్వహించాలని, భక్తులు, నిర్వాహకులు అధికారులకు సహకరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. భక్తి శ్రద్ధలతో జగిత్యాల పట్టణంలో ఈ నెల 23, 24వ తేదీలలో వినాయక నిమజ్జన వేడుకలు జరుగనున్న నేపథ్యంలో జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక ఇతర శాఖల ఆద్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎటువంటి సంఘటనలు జరగకుండా శోభయాత్ర, నిమజ్జనం వేడుకలు చేసుకోవాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళికతో వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనానికి కావలసిన, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు, అగ్ని మాపక శాఖ, మత్స్యశాఖ, అధికారులు సేవలు అందించాలని, నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేయించాలని, భారీ క్రేన్లు, చిన్న క్రెన్ లు, గజ ఈతగాళ్ళు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ వాసులతో పాటు భక్తులు, పిల్లలు తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం వేడుకలు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, తహసీల్దార్ రాం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 19 :** జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల జగిత్యాలలో ఒక ఎం.పీ.హెచ్.డబ్ల్యు అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై.రమేష్ బాబు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ బీఎస్సీ నర్సింగ్‌లో 50 శాతం మార్కులు ఉన్నవారు అర్హులని, ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 24 లోపు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం, రూమ్ నెం.125, కలెక్టరేట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## జగిత్యాల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 19 :** జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ అభివృద్ధి పనులపై శనివారం మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల పట్టణంలో అవసరమైన నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, తాగు నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా ప్రజలకు నీరు అందించడం, నూతన వాటర్ ట్యాంక్, పైప్‌లైన్ల నిర్మాణం, పారిశుద్ధ్యంపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఈ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ సత్యప్రవీణ్, చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డీఈ వరుణ్, ఏఈలు దీపక్, రాహుల్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా సంక్షేమానికి పెద్దపీట

### -జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 19:** తెలంగాణలో మహిళా సాధికారతే లక్ష్యంగా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల రూరల్ మండలం వంజరిపల్లి గ్రామంలో రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న శ్రీ లక్ష్మీపార్వతి మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేసి, గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అనంతరం ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న ఉప సర్పంచ్ తిరుపతిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, సర్పంచ్ గంగమల్లయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల ముకుందం, ఎంఆర్వో హకీమ్, ఎస్సై ఉమాసాగర్, ఎంపీవో రవిబాబు, ఏఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ (19):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని అమ్మకపేట్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం యూనిఫామ్ లను మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాశీరెడ్డి బన్సర్ రెడ్డి పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగుల జనార్దన్, ఉపాధ్యాయులు రాజయ్య,రాజేంధర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గణమిత్ర కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**

**- దాతలకు, నాయకులు, ప్రముఖులకు జ్ఞాపికల అందజేత**



చురకలు విలేకరి మెట్‌పల్లి, సెప్టెంబర్ (19): జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని కళానగర్‌లో గణ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినా యక మండపం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆడంబరంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం వినాయకుడికి ప్రత్యేక పూ జలు, అభిషేకాలు నిర్వహించడంతో పా టు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇబ్రహీం పట్నం మండలం లోని వేములకుర్తి గ్రామానికి చెందిన కొంపల్లి మహేందర్ రావు--కవిత దంపతుల ప్రథమ పుత్రుడు హర్షిత్ అన్నప్రసాద వితరణకు విరాళం అందించారు. వారి సహకారం తో గణ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్న ప్రసాదం చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వినాయకుడిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తులతో సందడిగా వినాయక మండపం..**

వినాయక నవరాత్రి ఉత్సవాల సంద ర్భంగా కళానగర్ వినాయక మండపం భక్తులతో సందడిగా మారింది. ఉదయం నుంచే భక్తులు మండపానికి చేరుకుని స్వామివారికి పూజలు, హారతులు సమర్పించారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

**దాతలకు జ్ఞాపికల అందజేత...**

ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న దాతలు, నాయకులు, ప్రముఖులను గణ మిత్ర కమిటీ సభ్యులు సన్మానించి జ్ఞాపిక లను అందజేశారు. వినాయక ఉత్సవా లను విజయవంతంగా నిర్వహించేం దుకు ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పా ట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో గణ మిత్ర కమిటీ సభ్యులు వన్నె ల రాజేశ్, పాలెం విక్రమ్, కంఠం శివ చరణ్, వన్నెల సాయికుమార్, వంగరి నిథిశ్, రాజారపు అరుణ్, సౌడల సాయి కృష్ణ, గోలి సందీప్, బత్తిని సాయి కిరణ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు ఈకేవైసీ తప్పనిసరి

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ (19):** మహిళా సంఘాల సభ్యుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు పేర్కొన్నారు . మహిళా సంఘాల ద్వారా అర్హులైన సభ్యులకు వివిధ ప్రయోజ నాలు, రుణ సదుపాయాలు అందుతున్న నేపథ్యంలో సభ్యుల వివరాలను పూర్తి స్థాయిలో నమోదు చేస్తున్నారు. ఇందులో భాగంగా పొదుపు సంఘాల సభ్యులకు ఈకేవైసీ ప్రక్రియను తప్పనిసరి చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ నిబంధన అమలులో ఉంది.గ్రామల వారిగా మహిళసంఘల సభ్యుల వివరాలు పోటోలతో ఈకెవైసి చేస్తున్నారు. మండలం లోని గోదూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ, యామా పూర్, వేములకుర్తి, ఫకీర్ కోండాపూర్, బర్దిపూర్, ములరాంపూర్,ఎర్దండి, కోమటి కోండపూర్,వర్షకోండ, ఇబ్రహింపట్నం, డబ్బ, అమ్మకపేట్, ఎర్రాపూర్, కేశాపూర్, కోజన్ కోత్తూర్ గ్రామాలలో ఈకెవైసి ప్రకియ చురుగ్గా కొనసాగుతుంది.

**లోకోస్ యాప్‌లో సమగ్ర సమాచారం...**



పొదుపు సంఘాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని లోకోస్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. సంఘంలో చేరిన ప్పటి నుంచి సభ్యుల వివరాలతో పాటు వారి ఆర్థిక కార్యకలాపాలు, రుణాల వివరాలు, వాయిదాల చెల్లింపులు తది తర సమాచారాన్ని ఎప్పటికప్పుడు నమో దు చేస్తున్నారు. దీనివల్ల సంఘాల పని తీరును పర్యవేక్షించడంతో పాటు సభ్యు లకు అందుతున్న ఆర్థిక ప్రయోజ నాల ను అధికారులు గుర్తించే అవకాశం ఉంటుంది.

**ఆధార్‌తో మొబైల్ నంబర్ అనుసంధానం తప్పనిసరి..**

సంఘ సభ్యులకు సంబంధించిన ఆధార్ వివరాల అనుసంధాన ప్రక్రియలో భాగం గా ఈకేవైసీ నిర్వహిస్తున్నారు. సభ్యుల ఆధార్‌లో నమోదైన మొబైల్ నంబర్ సక్రమంగా ఉండాలి. ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం అయి ఉంటే ఈకే వైసీ ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకోవచ్చు.

**వివరాలు సరిచేసుకున్న తర్వాతే ఈకేవైసీ**

ఆధార్‌లో మొబైల్ నంబర్ నమోదు కాకపోయినా, పాత నంబర్ కొనసాగు తున్నా ముందుగా ఆధార్ కేంద్రంలో వివరాలను నవీకరించుకోవాల్సి ఉంటుం ది. ఆధార్ వివరాలు సక్రమంగా ఉన్న తర్వాత ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

**సభ్యులు నిర్లక్ష్యం చేయొద్దు..**

ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాలకు అందే వివిధ పథకాలు, రుణాలు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు సభ్యుల వివరాలు సక్రమంగా ఉండటం అవసరమని అధికారులు పేర్కొన్నారు. అందువల్ల ప్రతి పొదుపు సంఘం సభ్యురాలు తప్పనిసరిగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు. ఆధార్, మొబైల్ నంబర్ వివరాల్లో ఏమైనా సమ స్యలు ఉంటే వెంటనే సరిచేసుకుని ఈకే వైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరుతున్నారు.

**ఈకేవైసీ తప్పనిసరిగా పూర్తి చేయాలి శంకర్ - అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ (ఇబ్రహింపట్నం)**

మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవడంతో పాటు ఈకేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలి. మహిళా సంఘాల సభ్యుల వివరాలు డిజిటల్‌గా నమోదు కావడం వల్ల ప్రభుత్వ పథకాలు, బ్యాంకు అను సంధానం, రుణాలు తదితర సేవలు సులభంగా అందే అవకాశం, అర్హత ఉన్న ప్రతి సభ్యురాలు సంబం ధిత సిబ్బందిని సంప్రదించి ఆధార్ తదితర వివరాలను పరిశీలిం చుకుని ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి. మహిళా సంఘాల కార్యకలాపాలు, బ్యాంకు లింకేజీ, జీవ నోపాధి కార్యక్రమాలకు సభ్యుల వివరా ల నమోదు కీలకంగా ఉంటుంది.

# నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థుల క్షేత్రస్థాయి సందర్శన

**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 19 :** నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఫీల్డ్ విజిట్‌లో భాగంగా శనివారం స్థానిక గ్రంథాలయం, పోలీస్ స్టేషన్, పోస్టాఫీసును విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల విధులు సేవలు ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. గ్రంథాలయంలో పుస్తకాల వినియోగం పఠన ప్రాధాన్యత గ్రంథాలయ నిర్వహణపై అవగాహన



పొందారు. పోలీస్ స్టేషన్‌లో పోలీసుల విధులు శాంతిభద్రతల పరిరక్షణ ప్రజలకు అందించే సేవలను తెలుసుకున్నారు. పోస్టాఫీసులో ఉత్తరాలు పార్శిళ్ల పంపిణీ తపాలా సేవల నిర్వహణను పరిశీలించారు.పాఠ్యాంశాలకు అనుసంధానంగా ప్రత్యక్ష అనుభవం కల్పించడం ద్వారా విద్యార్థుల్లో సామాజిక అవగాహన పరిశీలనా శక్తి బాధ్యతాయుత పౌరసత్వ లక్షణాలు పెంపొందుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జ్యోత్స్న, ఉపాధ్యాయులు మోహన్ ప్రసాద్, యూసుఫ్, సైఫుద్దీన్, నరేందర్ రాజుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారి గుంతలకు మరమ్మతులు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ (19):** జగిత్యాల జిల్లా మండలం లోని ఇబ్రహీంపట్నం --వర్షకొండ రహదారిపై ఏర్పడిన గుంతలకు శనివారం ఇబ్రహింపట్నం గ్రామ సర్పంచ్ బద్దం గోపి,ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్ లు మరమ్మతులు చేయించారు. రహదారిపై గుంతల కారణంగా వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన సర్పంచ్ స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టించారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి రహదారికి మరమ్మతులు చేయించడం అభినందనీయమని,రహదారి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

## ఘనంగా పోషణ మాసం కార్యక్రమం



**జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 19:** పొలాస గ్రామంలోని అంగన్వాడీ ఒకటవ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్‌వైజర్ పవిత్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పవిత్ర మాట్లాడుతూ తల్లులు తమ పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలకు అందించే ఆహారంలో పోషక విలువలు ఉండేలా చూసుకోవాలని, సమతుల్య ఆహారాన్ని అందించడం ద్వారా పిల్లల శారీరక, మానసిక వికాసానికి తోడ్పడవచ్చని వివరించారు.అలాగే తల్లులకు మంచి ఆహారపు అలవాట్లపై సవివరంగా అవగాహన కల్పించారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు తదితర పోషక పదార్థాలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. పిల్లలకు పరిశుభ్రమైన ఆహారం, సురక్షితమైన తాగునీరు అందించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఉషారాణి, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడమే పోషణ మాసం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రతా చర్యలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 19 :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ (ఐపీఎస్) పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, స్టేషన్ రికార్డులు, బీట్ వ్యవస్థ, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను సమీక్షించారు. గణేష్ మండపాల వద్ద నిరంతరం భద్రతను పర్యవేక్షిస్తూ నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలని, విగ్రహాల ఊరేగింపు మార్గాలను ముందుగానే పరిశీలించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌ను పెంచడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని ఆదేశించారు.చోరీలు, గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిఘా కొనసాగించాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఆయన వెంట కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ శ్యామ్ రాజ్ ఉన్నారు.

# బీడీ కార్మికులకు కనీస పెన్షన్ రూ.5 వేలు అమలు చేయాలి



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 19 :** బీడీ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస పెన్షన్‌ను రూ.1,000 నుంచి రూ.5,000కు పెంచి వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి సుతారి రాములు డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఉమ్మడి ఐదు జిల్లాల నుంచి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ద్వారా అమలవుతున్న 1995 పెన్షన్ పథకంలో ప్రస్తుతం కనీస పెన్షన్ రూ.1,000 మాత్రమే ఉందన్నారు. దానిని రూ.5,000కు పెంచాలని దశాబ్దకాలంగా కార్మికులు పోరాటాలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఈపీఎఫ్ ట్రస్ట్ బోర్డు చేసిన ప్రతిపాదనకు కేంద్ర ఆర్థిక శాఖ సహకరించి పెన్షన్ పెంపును అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో చలో ఢిల్లీ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణలో బీడీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు జీవన భృతికి సంబంధించిన 2014 కటాఫ్ తేదీని తొలగించి, ప్రావిడెంట్ ఫండ్ కార్డు ఉన్న అర్హులైన బీడీ కార్మికులందరికీ రూ.2,016 జీవన భృతి అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నెలకు 26 రోజుల పని కల్పించడంతో పాటు నాణ్యమైన తునికాకు సరఫరా చేయాలని కోరారు. బీడీ కార్మిక సంక్షేమ ఆస్పత్రుల్లో ఉచిత మందులను సమృద్ధిగా అందించాలని, ఈఎస్ఐ ఆస్పత్రిని నిర్మించాలని డిమాండ్ చేశారు. 2010లో నిలిపివేసిన కనీస వేతనాల జీవో 41ను అమలు చేయాలని, ఇందుకోసం సోదర కార్మిక సంఘాలతో కలిసి జిల్లా, రాష్ట్ర స్థాయిలో సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. గత నెల బీహార్‌లో జరిగిన ఆల్ ఇండియా బీడీ అండ్ సిగార్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ మహాసభల్లో, ఈ నెల 6, 7, 8 తేదీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగిన ఏఐటీయూసీ నాలుగో రాష్ట్ర మహాసభల్లో బీడీ కార్మికుల సమస్యలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎం.డి.మౌలానా, ఉపాధ్యక్షులు రంగారెడ్డి, ఎం.డి.ముక్రం, సహాయ కార్యదర్శులు భాను, అయ్యావారిల లక్ష్మణ్, కె.వి.అనసూయ, గంగాధర్, మహమ్మద్ అలీ, జక్కు రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 19:** ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్‌లో ఉచిత సీటు సాధించిన ఏ.జి.బి. అబ్దుల్ హఫీజ్ కుమారుడిని మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశాల మేరకు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించిన నాయకులు, భవిష్యత్తులో వైద్య రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రేస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్ షేక్ మొకీమ్, కాంగ్రెస్ నాయకులు బర్ల సూరి, జట్టి లక్ష్మణ్, లవ్ కుమార్, సురేష్, మార్గం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్, 17 :** పేరెంట్--టీచర్స్ సమావేశం సందర్భంగా ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన తిరుక్కోవల నారాయణతో పాటు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కటకం సురేందర్, సాగర్‌లను గ్రామస్తులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్రిలోచన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాలకు పకడ్బందీ ఏర్పాట్లు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ (19):** వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జనానికి గుర్తించిన ప్రాంతాలను తహశీల్దార్ వరప్రసాద్, ఎస్ఐ నవీన్‌కుమార్, ఇబ్రహీంపట్నం ఏఈ శ్రీరాముల సతీష్ తమ సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. సిబ్బంది కీ పలు సుచనలు చేశారు.

**17 గ్రామాల్లో నిమజ్జన స్థలాల పరిశీలన...**

మండలంలోని గోదూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, బర్దిపూర్, ములరాంపూర్, ఎర్దండి, కోమటికొండాపూర్, వర్షకొండ, డబ్బ, ఇబ్రహీంపట్నం, ఎర్రాపూర్, అమ్మకాపేట్, కేశాపూర్, కోజన్ కొత్తూర్ గ్రామాల్లోని చెరువులు, కుంటలు, గోదావరి నది పరివాహక ప్రాంతాలను అధికారులు పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, గణేష్ మండపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు.

**భద్రతకు అధిక ప్రాధాన్యం...**

నిమజ్జన స్థలాల్లో నీటి లోతును పరిశీలించి, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించాలని అధికారులు సూచించారు. భక్తులు, యువత నీటిలోకి వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు.

**ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి...**

విగ్రహాలను నిమజ్జన ప్రాంతాలకు తరలించే సమయంలో ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## -భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 19 :** భద్రతా నిబంధనలను గణేశ మండపాల నిర్వాహకులు తప్పకుండా పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పెద్దపల్లి పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో వినాయక మండపాల నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత ప్రభుత్వశాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ,పోలీస్ అధికారులు, తహసీల్దార్,మున్సిపల్ కమిషనర్,విద్యుత్ శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ ఏఈఈ,మత్స్యశాఖ,వైద్య ఆరోగ్య శాఖ, ఆర్అండ్‌బీ శాఖ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ప్రజలు, భక్తులు,మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని సూచించారు.నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,పోలీసులు సూచించే భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మండపాల నిర్వాహకులు నిమజ్జన శోభాయాత్ర సమయంలో క్రమశిక్షణ పాటించాలని,నిర్ణయించిన మార్గాలు, నిబంధనలకు అనుగుణంగా శోభా యాత్ర నిర్వహించాలని సూచించారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

**మినీ ట్యాంక్‌బండ్ నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు**

సమావేశం అనంతరం డీసీపీ బి. రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్, రెవెన్యూ ,మున్సిపల్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు మినీ ట్యాంక్‌బండ్ నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులు ప్రమాదవశాత్తు నీటిలోకి వెళ్లకుండా అవసరమైన బారికేడింగ్,విద్యుత్ దీపాల ఏర్పాటు, పోలీస్ బందోబస్తు,రాకపోకల నియంత్రణ,విద్యుత్ భద్రత తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా రక్షణచర్యలు చేపట్టడంతో పాటు అవసరమైన సిబ్బంది,ఇతర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. నిమజ్జన సమయంలో భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ,వాహనాల నిలుపుదల, రాకపోకలు, అత్యవసర వాహనాలకు మార్గం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.నిమజ్జన ప్రాంతంలో ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు తెలిపారు.వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు,భక్తులు, మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్లు చేపడుతున్నట్లు డీసీపీ తెలిపారు.

# సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలి

## -ప్రధాని మోదీకి లేఖ రాసిన మాజీ ఎంపీ గొట్టె భూపతి



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, సెప్టెంబర్ 19 :** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ ఎంపీ గొట్టె భూపతి ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ రాశారు. పెద్దపల్లి ప్రాంతంలో సింగరేణి కాలరీస్,ఎన్టీపిసి, ఎరువుల కర్మాగారంతో పాటు ఎన్నో భారీ పరిశ్రమలు నెలకొని ఉన్న విషయాన్ని ఆయన తన లేఖలో ప్రస్తావించారు.వీటితోపాటు చిన్న,మధ్యతరహా పరిశ్రమలలో తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా దేశం నలుమూలల నుంచి ఎంతో మంది ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ఈ ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారని మాజీ ఎంపీ భూపతి ప్రధానికి రాసిన లేఖలో వివరించారు. అనేక పరిశ్రమలకు పాలవాళంగా మారిన ఈ ప్రాంతంలో దశాబ్దాల నుంచి స్థిర నివాసం ఏర్పరుచుకుని జీవనం సాగిస్తున్న వారు కూడా ఉన్నారని ఉదాహరణలతో పేర్కొన్నారు.ఉద్యోగులు, కార్మికుల పిల్లలు ప్రైవేటు కాలేజీలు, విద్య సంస్థల్లో చేరడానికి చాలా సమస్యలు న్నాయని,అందులో ప్రధానమైనది ఆర్థిక సమస్య అని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కార్మిక కుటుంబాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో సెంట్రల్ వర్సిటీని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోని పరిశ్రమలు, సంస్థలతోపాటు ప్రైవేటు పరిశ్రమలు, సంస్థల్లో వేలాది మంది ఉద్యోగులు పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. వీరందరినీ దృష్టిలో పెట్టుకుని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని ఆయన ప్రధానిని కోరారు. ఆవశ్యకత ఎంతైనా ఉంది.ఈ విషయంపై దృష్టి సారించి, పారిశ్రామిక పట్టణంగా గుర్తింపు పొందిన పెద్దపల్లి లేదా గోదావరిఖని ప్రాంతాల్లో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ గొట్టె భూపతి ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దళిత బిడ్డ ఆత్మహత్య పై పెదవి విప్పని దళిత ఎంపీ

## -వంశీ మాట్లాడాలని ఆసంపల్లి వాసు డిమాండ్

## -గోదావరిఖనిలో దళిత శక్తి ప్రెస్ మీట్

**చురకలు ప్రతినిధి, గోదావరిఖని, సెప్టెంబర్ 19 :** ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థిని అక్షిత రాణికి మృతి పట్ల యావత్ రాజకీయ ప్రముఖులు మాట్లాడక పోవడం పట్ల ఆసంపల్లి వాసు శ్రీనివాస్ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు.దళిత ఎంపీ వంశీ కృష్ణ కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని,కనీసం విచారం వ్యక్తం చేయకుండా ఎందుకు మౌనంగా ఉన్నారని వాసు ప్రశ్నించారు.మాదిగ మహా శక్తి కోర్ కమిటీ సభ్యుల బృందంతో కలిసి గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆసంపల్లి వాసు మాట్లాడారు.బీటెక్ చదివిన తాండ్ర అక్షిత రాణి సింగరేణిలో అప్రెంటిస్‌షిప్ కోసం వెళ్లిన సమయంలో ఎదుర్కొన్నట్లు కుటుంబం పేర్కొంటున్న వేధింపులపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.దళిత ఎంపీ వంశీ ప్రాతినిధ్యం వహిస్తున్న పెద్దపల్లిలో ఒక దళిత ఆడ బిడ్డ అధికారుల వేధింపులు భరించలేక ఆమె చనిపోయిందని చెప్పారు.అక్షిత రాణి ఫిర్యాదులను అధికారులు



పట్టించుకోలేదనే ఆరోపణలపై కూడా విచారణ జరపాలని కోరారు. “అక్షిత రాణి ఒక మాదిగ బిడ్డ. కులం, స్థాయి చూడకుండా ప్రతి ఒక్కరి ఫిర్యాదుకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యమంత్రి, రామగుండం ఎమ్మెల్యే వెంటనే స్పందించి అక్షిత రాణి కుటుంబానికి న్యాయం చేయాలి” అని ఎంపీ వెంటనే స్పందించాలని ఆసంపల్లి వాసు అన్నారు.ఈ కార్యక్రమంలో కుక్క కనకరాజు, కుక్క అశోక్, జనగాం సప్న, ఆసంపల్లి రవి, న్యాతరి ఆదిత్య, పల్లె ప్రశాంత్, కుమ్మరి వెంకటస్వామి, పల్లె క్రాంతికుమార్, గుడిసెల నంబయ్య, రాజు, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్యను దర్శించుకున్న వివిధ పార్టీల నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 19 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని రాంనగర్లో నెలకొల్పిన బొజ్జ గణపయ్యలను వివిధ పార్టీల నాయకులు ఐక్యంగా దర్శించుకున్నారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఆయా పార్టీల నాయకులను గణపతి మండప నిర్వాహకులు శాలువతో సత్కరించారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.ఇందులో గడప కృష్ణమూర్తి,మత్స్యగిరి రాము,గాండ్ల మోహన్,కొయ్యడ సతీష్,మల్లారపు అరుణ్ కుమార్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాము,వార్డు సభ్యులు మెరుగు కుమార్,పచ్చునూరి రాజు,సాయి, సాగర్, తోపాటు గుర్రం వంశీ,మంగ సంపత్,చాగంటి రాహుల్, మంగ సంతు, జంగిపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబుతోనే గ్రామాల అభివృద్ధి

## -ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 19 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోనే మంథని నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతూ ఉందని కమాన్ పూర్ ఏఎంసి చైర్మన్ వైనాల రాజు అన్నారు.శనివారం ముత్తారం మండల స్థాయి సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వైనాల రాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.నేడు మంత్రి శ్రీధర్ బాబుతో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పలిమెల మండలం నుండి పాలకుర్తి మండలం వరకు ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.అలాగే ప్రజా ప్రతినిధులు సర్పంచులు తమ తమ గ్రామాల్లో అభివృద్ధి చేసి గ్రామానికి మంచి కల్పన చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అధికారులు సర్పంచులు పాల్గొన్నారు.

# కోనరావుపేట వ్యవసాయ సహకార సంఘం కమిటీ నియామకం

## -చైర్మన్‌గా చేపూరి గంగాధర్



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల సెప్టెంబర్ 19 :** కోనరావుపేట వ్యవసాయ సహకార సంఘం నూతన కమిటీని నియమించారు. చైర్మన్‌గా చేపూరి గంగాధర్‌ను నియమించగా, సభ్యులుగా మనువాడ భూమయ్య, కులేరు సత్తవ్వ, నునవత్ శంకర్, ముదాం సత్తయ్య, కర్రే శంకరయ్య, మోతే రాంరెడ్డి, నాలుక సత్యం, రావులపల్లి మహిపాల్‌రెడ్డి, గుమ్మడి అమృతరావు, తాళ్లపల్లి రాజయ్య, భూక్యా ప్రకాష్, నేవూరి పుష్పలత నియమితులయ్యారు. మొత్తం 13 మందితో కమిటీ ఏర్పాటైంది.

## నిర్మల్ యువతకు ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణ



**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 19 :** నిర్మల్ జిల్లా యువతకు పోలీస్ ఉద్యోగాలపై అవగాహన కల్పిస్తూ, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులను ప్రోత్సహించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సహకారంతో ఉచిత ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ.జానకి షర్మిల తెలిపారు. ఈ నెల 28వ తేదీ సోమవారం నుంచి నిర్మల్‌లో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని ఎస్పీ వెల్లడించారు. పోలీస్ కానిస్టేబుల్,ఎస్ఐ తదితర పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన వివిధ సబ్జెక్టులపై శిక్షణతో పాటు పరీక్షల విధానం, సన్నద్ధతకు సంబంధించిన మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఇలా నమోదు చేసుకోవాలనీ తెలిపారు.పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న ఆసక్తి గల అభ్యర్థులు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓను సంప్రదించి, బయోడేటాను సమర్పించి శిక్షణలో అడ్మిషన్ పొందాలి. శిక్షణకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు.శిక్షణ సమయం ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఉంటుందని తెలిపారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్న నిర్మల్ జిల్లా యువత ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో శిక్షణ పొంది పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ.జానకి షర్మిల ఆకాంక్షించారు.

## కేరళ స్కూల్ పూర్వ విద్యార్థినికి డాక్టరేట్

**-పలువురి అభినందన**



**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ సెప్టెంబర్ 19 :** హుజూరాబాద్ కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పూర్వ విద్యార్థిని వెంపటి మధులిక ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి పట్టా పొందారు. ప్రధానోపాధ్యాయురాలు కాటం సౌజన్య, అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు డాక్టరేట్ పొందిన మాధురికను అభినందించారు. మధులిక 1999-2000లో కేరళ పాఠశాలలో ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేశారు. కరీంనగర్ ట్రినిటి కళాశాలలో ఇంటర్మీడియట్, వరంగల్ కాకతీయ ఇంజనీరింగ్ కళాశాలలో బీ.టెక్, అదే కళాశాలలో ఎంబీఏను పూర్తి చేశారు.హైద్రాబాద్‌లోని ఉస్మానియా విశ్వ విద్యాలయంలో "రిసోర్స్ ఆఫ్ హ్యూమన్" అంశంలో పరిశోధనా గ్రంథాన్ని సమర్పించి పీహెచ్‌డీని పొందారు. హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకురాలిగా మధులిక పనిచేస్తోంది.పాఠశాల విద్యార్థినీ పీహెచ్‌డీ పట్టాను సాధించడంపై పాఠశాల డైరెక్టర్లు గౌతమ్‌రెడ్డి,సంపత్,ఉపాధ్యాయులు రాజు, మనోజ్, వాణిశ్రీ,సరిత తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్‌లో పేలిన సిటి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 19 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 33/11 కెవి ఓల్డ్ విద్యుత్తు సబ్ స్టేషన్‌లో మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి సిటి పేలి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు ఏర్పడడంతో ఏఈ రాకేష్ రెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ రమేష్ లైన్మెన్ లక్ష్మీరాజ్యం కోరుట్ల పేట విద్యుత్ సబ్స్టేషన్ నుండి రివర్స్ విద్యుత్తు సరఫరాను పునహోద్ధరించారు. సిటిని సరిచేయడానికి సిరిసిల్లకు చెందిన ఎన్పీడీసీఎల్ పోడక్షన్ టీంకు సమాచారం అందించామని వారు సాయంకాలంలోగా వచ్చి సరిచేస్తారని ఏ ఈ రాకేష్ రెడ్డి తెలిపారు.

# భూమి అమ్మేవాడిదికాదు,దున్నేవాడికి చెందాలి

**-పెద్దపల్లిలో రైతు సమస్యల సాధన సమితి సదస్సు**

**-పాల్గొన్న గడ్డం లక్ష్మణ్,రిటైడ్ జడ్జ్ చంద్రకుమార్**




**చురకలు ప్రతినిధి, పెద్దపల్లి, సెప్టెంబర్, 19 :** అమెరికాతో భారత్ ఇటీవల కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలు,వ్యవసాయ రంగంపై వాటి ప్రభావాన్ని పున:సమీక్షించా కావాలి.. ఇదే సమయంలో దేశంలోని ప్రకృతి సంపద ఐనా భూమి అమ్మేవాడిది కాదు,అది దున్నేవాడి చేతికి రావాలని సదస్సు ముందు పెట్టింది.శుక్రవారం పెద్దపల్లిలో రైతు సమస్యల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులో వక్తలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడి మడుగుల మల్లన్న ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏలేశ్వరం వెంకటేష్, దుర్గం నగేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తలుగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్,పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పేద ప్రజలకు "దున్నే వానికే భూమి" అనే డిమాండ్‌తో నక్సల్బరి వంటి రైతాంగ ఉద్యమాలు పుట్టుకొచ్చాయని పేర్కొన్నారు.మరోవైపు సెజ్‌లు, పారిశ్రామీకరణ,ఫ్యాక్టరీల ఏర్పాటు పేరుతో కార్పొరేట్ సంస్థలకు లక్షలాది ఎకరాల భూములను కేటాయిస్తున్నారని విమర్శించారు. వ్యవసాయం చేసుకునే భూమిలేని పేదలకు ప్రభుత్వం భూములను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.విదేశాల్లో రైతులకు ప్రభుత్వాలు నీటిపారుదల, విత్తనాలు, ఎరువులు తదితర వ్యవసాయ అవసరాలకు వివిధ రకాల మద్దతు, సబ్సిడీలు అందిస్తున్నాయని తెలిపారు. అదే విధంగా భారతదేశంలో వ్యవసాయంపై ఆధారపడుతున్న కోట్లాది కుటుంబాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు, చౌకగా ఎరువులు, సాగునీటి సౌకర్యం, పండించిన పంటలకు గిట్టుబాటు ధర, మార్కెటింగ్ సౌకర్యాలు, శీతల గిడ్డంగులు తదితర మౌలిక వసతులు కల్పించాలని కోరారు.భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన మార్కెట్ యాక్సెస్, సుంకాలు, ఇతర వాణిజ్య పరిమితులపై పలు అంశాలు చర్చకు వచ్చినట్లు అధికారిక పత్రాలు పేర్కొంటున్నాయి. భారత ప్రభుత్వం సున్నితమైన వ్యవసాయ ఉత్పత్తులకు రక్షణ కల్పించేందుకు కొన్ని ఉత్పత్తులను మినహాయింపు జాబితాలో ఉంచినట్లు చెబుతోంది. భారత రైతులకు నష్టం కలిగించే విధంగా దిగుమతులు పెరగకుండా, దేశీయ వ్యవసాయ ఉత్పత్తులకు రక్షణ కల్పించాలని కోరారు.భారతదేశ ఎగుమతులు-దిగుమతులపై అనవసరమైన ఆంక్షలు, అధిక సుంకాల సమస్యలను పరిష్కరించి, రైతులు తమ ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పారదర్శకమైన మరియు న్యాయమైన మార్కెట్ పరిస్థితుల్లో విక్రయించుకునే అవకాశం కల్పించాలని వక్తలు కోరారు.రైతుల జీవనోపాధి, దేశ ఆహార భద్రత, వ్యవసాయ రంగం భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం రైతు ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చే విధానాలను అమలు చేయాలని,అలాగే బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి ఎక్కువ మొత్తం లో బడ్జెట్ కేటాయింపులు జరపాలి. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేయాలని సదస్సు పిలుపునిచ్చింది.ఈ సదస్సు లో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్, న్యూ డెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కోడిపుంజుల రాజన్న, సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సామాజిక నాయకులు పోరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమామహేశ్వర్‌లు ప్రసంగించారు. ఈ రైతు సదస్సులో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు రాజు అంజన్న పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరు లక్ష్మణ్, నారా వినోద్, రెడ్డి రాజుల సంపత్, శంకర్, సది రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్ భీమన్న, ప్రజాపంథా మాస్ లైన్ పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తిగుట్ల రాములు, గూళ్ల రాజు, బియ్యాల స్వామి, యాదన్న, సీనియర్ జర్నలిస్టు నరేంద్ర చారి సీపల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు.పిట్టల రమేష్,తూండ్ల రాజన్న, గోస్కుల రమేష్, కాసర్ల మల్లేశం, బుర్రగడ్డ రవి, తొలిపొద్దు అంజన్న, గోమేల సమ్మన్న ఆధ్వర్యంలో సంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి.

### అరకాలపల్లెలో...

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు




**-మహిళల డ్రెస్ కోడ్‌తో కుంకుమ పూజ, మహా అన్నదానం**

**చురకలు విలేకరి చిగురుమామిడి సెప్టెంబర్ 19 :** చిగురుమామిడి మండలం అరకాలపల్లె గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో కొలువైన గణనాథునికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు,భజన కార్యక్రమాలు నిర్వహించారు.శనివారం రోజున గ్రామ మహిళలు ఒకే రంగు డ్రెస్ కోడ్ తో వచ్చి సామూహిక కుంకుమ పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన చేసి గ్రామం సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నారు.మహా అన్నదానం ఆధ్వర్యంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏటా ఇలాగే భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు, ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రామం లో సుఖ సంతోషాలతో, అందరూ ఐక్యమత్యంతో ఉండాలని గణనాథుని వేడుకున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల మహిళల్లో భక్తి భావంతో పాటు ఐక్యత పెరుగు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహదాత చిట్యాలస్వాతి తిరుమలరెడ్డి, గ్రామ మహిళలు,గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

### 2 ఏళ్ల 11 నెలలకే జివెన్‌కు

## జాతీయ,అంతర్జాతీయ గుర్తింపు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 19 :** నిర్మల్ జిల్లా కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న న్యూరాలజిస్ట్ డాక్టర్ మనోజ్ భరత్ మరియు పీడియాట్రిషియన్ డాక్టర్ దివ్య దంపతుల కుమారుడు అయిన జీవెన్ అల్లూరు 2 సంవత్సరాల 11 నెలల వయస్సులోనే అసాధారణ జ్ఞాపకశక్తి, గుర్తింపు నైపుణ్యాలతో జాతీయ, అంతర్జాతీయ గుర్తింపులు సాధించాడు. ఇంటర్నేషనల్ స్టార్ కిడ్స్ అవార్డ్స్ నుంచి "స్టార్ కిడ్", ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి "సూపర్ టాలెంటెడ్ కిడ్", "వన్ ఇన్ ఎ మిలియన్" గుర్తింపులు పొందాడు. అలాగే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో " ఐబిఆర్ అచీవర్ "గా ఎంపికయ్యాడు. 100 జంతువులు, పక్షులు, కీటకాలు, 70 వాహనాలు, 50 కార్ల లోగోలు, 24 రంగులు, 12 ఆకారాలు, 39 పండ్లు, కూరగాయలను గుర్తించి పేర్లు చెప్పడం ద్వారా ఈ ఘనత సాధించాడు. జివెన్ చిన్న వయస్సులోనే అతడు ప్రదర్శిస్తున్న అసాధారణ జ్ఞాపకశక్తి, వేగవంతమైన గుర్తింపు సామర్థ్యం మరియు కొత్త విషయాలను నేర్చుకోవాలనే ఆసక్తి అందరి ప్రశంసలను అందుకుంటున్నాయి. అతడి సహజ ప్రతిభతో పాటు తల్లిదండ్రులు అందిస్తున్న నిరంతర ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ఈ విజయాలలో ముఖ్యమైన పాత్ర పోషించాయి. జివెన్ సాధించిన ఈ విశిష్ట విజయాలు అతడి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో పాటు నిర్మల్ ప్రాంత ప్రజలకు కూడా ఎంతో గర్వకారణంగా నిలిచాయి. చిన్నారులలోని ఆసక్తి, ప్రతిభను చిన్న వయస్సు నుంచే గుర్తించి ప్రోత్సహిస్తే వారు అసాధారణ విజయాలను సాధించగలరని జివెన్ నిరూపించాడు

న్యాయవ్యవస్థ-పోలీసు శాఖల సమన్వయంతో

# కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు

**-పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**
**-న్యాయవ్యవస్థ,పోలీస్ శాఖల అధికారుల సమన్వయ సమావేశం**





**చురకలు ప్రతినిధి కరీంనగర్, సెప్టెంబర్ 19 :** పోలీస్ హెడ్‌క్వార్టర్స్ లోని అస్త్ర కన్వెన్షన్ హాలులో శనివారం న్యాయవ్యవస్థ,పోలీస్ శాఖల అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. న్యాయ,పోలీస్ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం,కోర్టు సంబంధిత ఆన్‌లైన్ ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేయడం,కేసుల సత్వర పరిష్కారం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

**డిజిటలైజేషన్‌తో న్యాయ విచారణ మరింత వేగవంతం : ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఎస్. శివకుమార్**

కరీంనగర్: మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన క్రిమినల్ చట్టాల ద్వారా న్యాయవ్యవస్థలో డిజిటలైజేషన్ మరియు ఎలక్ట్రానిక్ ఆధారాల నిర్వహణ అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని కరీంనగర్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. శివకుమార్ పేర్కొన్నారు. పోలీసు మరియు న్యాయశాఖ సంయుక్త సమన్వయ సదస్సులో ఆయన మాట్లాడుతూ, నేర న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ఇంటర్-ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ ద్వారా 'వన్ డేటా-వన్ ఎంట్రీ' విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు.పోలీసు దర్యాప్తు, ఫోరెన్సిక్ నివేదికలు,కోర్టు రికార్డులను సమగ్రంగా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై అనుసంధానించడం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు కేసుల విచారణలో పారదర్శకత పెరుగుతుందన్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ-ఎఫ్ఐఆర్,ఈ-చార్జ్‌షీట్ల వినియోగం తప్పనిసరి అని,ఎలక్ట్రానిక్ విధానంలో ఫిర్యాదుల నమోదు,డిజిటల్ సమన్లు మరియు వర్చువల్ మోడ్‌లో సాక్షుల విచారణ వంటి ఆధునిక పద్ధతులు న్యాయ ప్రక్రియను మరింత సులభతరం చేస్తున్నాయని వివరించారు.నేర న్యాయవ్యవస్థ సజావుగా సాగాలంటే న్యాయశాఖ మరియు పోలీసు విభాగాల మధ్య నిరంతర పరస్పర సమన్వయం ఎంతో అవసరమని,ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.సిపి గౌష్ ఆలం మాట్లాడుతూ ,న్యాయవ్యవస్థ, పోలీస్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయడం ద్వారా కేసుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు,కోర్టు సంబంధిత ప్రక్రియల్లో జాప్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

**ఆన్‌లైన్ ప్రక్రియల అమలుపై ప్రత్యేక దృష్టి**

ఐసీజేఎస్, సీసీటీఎన్ఎస్ ఆన్‌లైన్ ప్రక్రియల అమలులో భాగంగా ఈ-ఎఫ్ఐఆర్,ఈ-ఛార్జ్‌షీట్,ఈ-సమ్మన్స్ తదితర అంశాలపై చర్చించారు. ఈ-ఎఫ్ఐఆర్‌లను సంబంధిత కోర్టులు సకాలంలో స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని,వాటి పర్యవేక్షణ కోసం ఈ-ఎఫ్ఐఆర్ స్వీకరణ సమయంలో పీటీఎన్ నంబర్ నమోదు చేయాలని సూచించారు.అదేవిధంగా ఈ-ఛార్జ్‌షీట్‌లను సంబంధిత కోర్టులు నిర్ణీత కాలవ్యవధిలో పరిగణనలోకి తీసుకునేలా సమన్వయం చేసుకోవాలని, తద్వారా కేసుల పరిష్కారంలో జాప్యాన్ని నివారించాలని సూచించారు.

**ఈ-సమ్మన్స్ వినియోగానికి ప్రాధాన్యత**

వర్తించే సందర్భాల్లో సాక్షులు, నిందితులకు భౌతిక సమన్లకు బదులుగా ఈ-సమ్మన్స్ విధానం ద్వారా సమన్లు జారీ చేసే ప్రక్రియను ప్రోత్సహించాలని సమావేశంలో చర్చించారు.ఈ విధానాన్ని సకాలంలో అమలు చేయడం ద్వారా సమన్ల జారీ, అమలులో మరింత సమర్థత సాధించవచ్చని తెలిపారు.కోర్టు, పోలీస్ సిబ్బందికి ఈ-ఎఫ్ఐఆర్,ఈ-ఛార్జ్‌షీట్ స్వీకరణ, ఈ-సమ్మన్స్ విధానాలపై సంయుక్తంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించే అంశంపై కూడా చర్చించారు.

**కోర్టు-పోలీసు సమన్వయంతో సమస్యల పరిష్కారం**

ఈ-ఎఫ్ఐఆర్‌లు, ఈ-ఛార్జ్‌షీట్‌లు, ఈ-సమ్మన్స్‌కు సంబంధించిన ప్రక్రియల్లో కోర్టు, పోలీస్ సిబ్బంది మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపరచాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారుల సహకారంతో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.తీర్పుల ప్రతులు, సాక్షుల వాంగ్మూలాలను సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేసి అందుబాటులో ఉంచడం ద్వారా కేసుల పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షించాలని సూచించారు. కేసుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కోసం ఈ-ఎఫ్ఐఆర్‌లు,ఈ-ఛార్జ్‌షీట్‌లు, స్వీకరించిన లేదా తిరస్కరించిన ఈ-ఎఫ్ఐఆర్‌లు,ఈ-సమ్మన్స్‌కు సంబంధించిన గణాంకాలను క్రమం తప్పకుండా అందించాలని సూచించారు.

**కేసుల దాఖలులో జాప్యం నివారణ**

ఛార్జ్‌షీట్‌లను అన్ని పని దినాల్లో స్వీకరించేలా సంబంధిత కోర్టులతో సమన్వయం చేసుకోవాలని, తద్వారా కేసుల దాఖలు ప్రక్రియలో అనవసర జాప్యాన్ని నివారించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.అలాగే గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత కేసులకు సంబంధించి కోర్టు పరిధి మారిన నేపథ్యంలో, ఆయా కేసుల స్వీకరణకు సంబంధించిన అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు.న్యాయవ్యవస్థ, పోలీస్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా కోర్టు సంబంధిత ప్రక్రియలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సూచించారు.ఈ సమావేశానికి న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ చౌక్, మంచిర్యాల చౌరస్తాలో

# నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లు ప్రారంభం

**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, సెప్టెంబర్ 19 :** నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా తెలంగాణ చౌక్, మంచిర్యాల చౌరస్తాలో ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నగరంలోని రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంతో పాటు నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ ఔట్‌పోస్ట్ బూత్‌లు ఎంతగానో



ఉపయోగపడతాయని తెలిపారు. ప్రయాణికులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామితో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, సబ్-ఇన్‌స్పెక్టర్లు,




ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన గౌతమేశ్వరాలయ చైర్మన్ గుండా రాజు



**చురకలు ప్రతినిధి మంథని, సెప్టెంబర్ 19 :** మంథని ఏసీపీ మడత రమేష్ ను శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుండారాజు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.శ్రీగౌతమేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గా నూతనంగా గుండా రాజు నియమకమైన సందర్భంగా ఏసిపి రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో గోదావరి తీరంలో జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏసీపీని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతగా ఏసీపీ మడత రమేష్ ను శాలువాతో సన్మానించారు.

## 33వ డివిజన్ కోకార్పొరేటర్ ఇక్రామ్ సికిందర్ తల్లి హఠాన్మరణం

**-పరామర్శించిన ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సుడా మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, సెప్టెంబర్ 19 :** 33వ డివిజన్ హుస్సేనీ పుర కోకార్పొరేటర్ ఇక్రామ్ సికిందర్ తల్లి ఆయేషా నఫీజ్ (60) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హఠాన్మరణం చెందారు. మరణ వార్త సమాచారం తెలుసుకొని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలు ఇక్రామ్ సికిందర్ నివాసానికి చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యం చెప్పారు. ఎంఐఎం జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, కార్పొరేటర్లు సయ్యద్ ఇబ్రహీం,మాజిద్ హుస్సేన్,కల్లెపల్లి బాల్ రాజు,ఎంఐఎం నాయకులు అబ్దుల్ గఫ్ఫార్,ఫసియుద్దీన్ ఖాలీద్, వాజిద్ అలీఖాన్, ఖాజా మజారోద్దీన్, వసీం, మెరాజోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేశ్ మండపాలలో పూజలు,అన్నదాన కార్యక్రమాలు

**-పాల్గొన్న సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**
**-మార్వాడి మందిర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కోమటిరెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 19 :** గణేశ్ నవరాత్రోత్సవాలలో భాగంగా సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మార్వాడి మందిర్ లోని గణేశ్ మంటపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారుమార్వాడీ మందిర్ నిర్వాహకులు కమల్ సోనీ మధు,వేణు వసావా,పవన్ ముందాడ తదితరులు నరేందర్ రెడ్డి ని ఆహ్వానించారు.గణేష్ పూజ అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వెంకటేశ్వర స్వామి దర్శనం అన్నమయ్యచే ప్రసాదం స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్నారు.పటేల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంతోష్ నగర్ లోని గణేష్ మండపంలో,గడమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జ్యోతినగర్ లోని గణేష్ మండపంలో,భాగ్యనగర్ లోని గణేష్ చౌరస్తా వద్ద గల గణేష్ మండపంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయాలి

**-అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేయాలి**

**-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, సెప్టెంబర్ 19 :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. ముఖ్యంగా నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో అర్హులైన ఒక్కరూ మిస్ కాకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, ఎంపీడీవోలతో కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా వివిధ కార్యక్రమాల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, ఈజీఎస్ పనులు, నీటి కుంటలు, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్లు, చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం అమలు, ప్రజాపాలన, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు.

**ఇందిరమ్మ ఇళ్ల పనులకు వేగం పెంచాలి**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణం ఇంకా ప్రారంభం కాని, వివిధ దశల్లో ఉన్న చోట్ల పనులను వేగవంతం చేయాలని సూచించారు. లబ్ధిదారులతో సమన్వయం చేసుకుంటూ నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పూరి గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, లబ్ధిదారులు నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేసేలా అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పనులను సైతం సత్వరమే చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**అర్హులెవరూ చేయూతకు దూరం కాకూడదు**

చేయూత పింఛన్ల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఇతర అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్హత ఉన్న ఒక్కరూ పింఛన్‌కు దూరం కాకూడదని, క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించాలని స్పష్టం చేశారు.

**గ్రామీణ మౌలిక వసతులకు ప్రాధాన్యం**

గ్రామాల్లో సీసీ రోడ్లు, ఈజీఎస్ పనులు, నీటి కుంటలు, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్ల నిర్మాణ పనులను నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చేపడుతున్న పనుల్లో జాప్యం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో వీఓ భవనాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**ప్రజా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

ప్రజాపాలన, ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలు, అభ్యర్థనలను అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి పరిష్కారం చూపాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో క్షేత్రస్థాయి అధికారుల పనితీరు కీలకమని, ప్రతి కార్యక్రమంలో స్పష్టమైన పురోగతి కనిపించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీఆర్డీవో గీత, ఎంపీడీవోలు, గ్రామీణ అభివృద్ధి సంస్థకార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ కార్డులకోసం ఎదురుచూపులు

**-తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళనలు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 19 :** ఏడాది కాలంగా సీనియర్ సిటిజన్స్ గుర్తింపు కార్డుల జారీని సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ నిలిపి వేయడం పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాలజిల్లాలోని వయో వృద్ధులు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం నుంచి గత ప్రభుత్వ పాలనలో, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఏడాదిన్నర వరకు సజావుగా జిల్లాల్లో సంక్షేమ శాఖ ద్వారా జారీ చేసిన సీనియర్ సిటిజన్స్ గుర్తింపు కార్డులను సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్‌కు చెందని కొన్ని సంఘాల వారు వయో వృద్ధుల నుంచి రూ.2నుంచి 4వేల వరకు డబ్బులు వసూలు చేసి వారి దరఖాస్తులు సంక్షేమ శాఖకు గంప గుత్తగా అందజేస్తున్నారనే ఫిర్యాదులపై గత రాష్ట్రసంక్షేమ శాఖ డైరెక్టర్ సీనియర్ సిటిజన్స్ కార్డుల జారీని నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేశారు.వాస్తవంగా ఏ వయో వృద్ధుడయినా సీనియర్ సిటిజన్స్ గుర్తింపుకార్డు జారీ కోసం సీనియర్ సిటిజన్స్‌అసోసియేషన్ ద్వారానే సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకోవాలనే నిబంధన ప్రభుత్వంజారీ చేసి ఆ దరఖాస్తు ల్లో సైతం స్పష్టం చేసింది. కానీ కొందరు వివిధసంఘాల ప్రతి నిధులు సంబందించిన జిల్లాల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ అధ్యక్షుల ద్వారా కాకుండా వారే సంక్షేమశాఖకు దరఖాస్తులు అందజేస్తున్నా సదరు సంక్షేమ అధికారులు తిరస్కరించక పోవడంతో గుర్తింపు కార్డుల జారీకి సంక్షేమశాఖ మంగళం పాడింది.

**సీనియర్ సిటిజన్స్ కార్డుల ప్రయోజనాలు ఇలా..**

ఈ కార్డుల వలన ఆయుష్మాన్ భారత్‌లో 70ఏళ్ళపై బడిన వారికి రూ.5లక్షలు భీమా,బ్యాంకింగ్ పన్ను మినహాయింపులు,వడ్డీ పెంపు,విమాన, రైలుప్రయాణం రాయితీలు, దేవస్థానాల వద్ద ప్రత్యేక క్యూ వంటి పలు సౌకర్యాలు కోల్పోతున్నారు.సంక్షేమ పథకాలలబ్ధికి కూడా ఈ కార్డులు ఉపయోగపడేవి.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వయోదికుల సంఖ్య1, 10,626 మంది ఉండగా, జగిత్యాల జిల్లా లో 1,08,395 మంది, రాజన్న సిరిసిల్ల జిల్లా లో 60,724 మంది, పెద్దపల్లి జిల్లా లో 87,486 మంది ఉన్నారు.వీరిలో 2017 నుంచి దాదాపు 30 శాతం వయో వృద్ధులు పిల్లల నిరాధరణకు గురవుతున్న వయో వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వ గుర్తింపు పొందిన ఎకయిక తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారి ద్వారా,10 శాతం సీనియర్ సిటిజనేతర సంఘాల ద్వారా సీనియర్ సిటిజన్స్ గుర్తింపు కార్డులు పొందియున్నారు.సీనియర్ సిటిజన్స్ కార్డుల జారీ నిలిపివేయడంతో ఇంకా 60శాతం మంది వయో వృద్ధులు సీనియర్ సిటిజన్స్ గుర్తింపు కార్డుల జారీ కోసం ఎదురు చూస్తు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తున్నారు . ఈ విషయం రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు తీసుకెళ్లగా సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే జారీకి ఆదేశాలిప్పిస్తామన్నారు.

**సీనియర్ సిటిజన్స్ గుర్తింపు కార్డులు పునరుద్దరించాలి.**

**హరి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు,తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్,జగిత్యాల జిల్లా….**

సీనియర్ సిటిజన్స్ గుర్తింపు కార్డులు వెంటనే పునరుద్దరించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, వివిధ ప్రయోజనాలకు అత్యవసర పరిస్థితుల్లో ఇవి ఎంతగానో ఉపయోగ పడుతాయి. దేవాలయాలు, పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో,ఇతర చోట్ల వీటిని తమ గుర్తింపు కోసం ప్రదర్శించే అవకాశం ఉంటుంది. సీనియర్ సిటిజన్స్ కు ఆర్ టి సి బస్సు ప్రయాణాల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని మా రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ఆధ్వర్యంలో కోరగా సానుకూలంగా స్పందించినందున ఈ రాయితీ, రైలు, విమాన ప్రయాణాల్లో, తదితర ప్రయోజనాల కోసం వెంటనే సీనియర్ సిటిజన్స్ గుర్తింపు కార్డుల జారీని చేపట్టేలా సంక్షేమ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాం.

## వాగేశ్వరి కళాశాలలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు



**-హాజరైన ఐపీఎస్ అధికారి గిరిధర్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 19 :** వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఈగల్ ఫోర్స్,కరీంనగర్ ,తెలంగాణ వారి ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐపీఎస్ అధికారి ఆర్.గిరిధర్,సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఈస్ట్‌ఈగల్ ఫోర్స్ & ఎస్.ఉపేందర్ డివిస్పి ఈగల్ ఫోర్స్ హాజరైనారు.ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వం చేపట్టిన డ్రగ్‌రహిత తెలంగాణ నవనిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఐపీఎస్ అధికారి ఆర్ గిరిధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లితండ్రుల పట్ల గురువుల పట్ల మరియు సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని అలా ఉంటేనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన అన్నారు మరియు సార్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన ఇద్దరు విద్యార్థులకు చెరో వెయ్యి రూపాయలు నగదు రూపంలో ఇచ్చి వారిని ప్రశంసించారు .తదుపరి ఈగల్ ఫోర్స్ యాంటీ డ్రగ్స్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు అలాగే డ్రగ్ రహిత సమాజ నిర్మాణంలో మేము కూడా భాగస్వామ్యం అవుతానని ప్రతి ఒక్కరితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. చివరగా కాలేజి యాజమాన్యం ప్రిన్సిపాల్, ఐపీఎస్ గిరిధర్ కి శాలువా మెమొంటో తో సత్కరించారు.ఈ కార్యక్రమానికి కళాశాల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ వి. విశ్వనాథ్ వినోద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్.శ్రీనివాస్ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.సాయినాథ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తగట్టులో... యువకుడి హఠాన్మరణం

**-శోకసంద్రమైన కొత్తగట్టు**

**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ సెప్టెంబర్ 19 :** శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో శనివారం విషాదం చోటుచేసుకుంది. గ్రామంలో అందరికీ తలలో నాలుకలా ఉండే యువకుడు కత్తెర మల్ల నరేష్ ఆకస్మికంగా హఠాన్మరణం చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. నరేష్ మృతితో అతని భార్య, కుమారుడు ఆదిత్య గుండెలవిసేలారోదించారు. నరేష్ మృతదేహాన్ని చూసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నరేష్ గుండె సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. నరేష్ మృతిని తమ ఊహించలేదని గ్రామస్తులు తెలిపారు. కొత్తగట్టు గ్రామం మంచి సేవా భావం కలిగిన యువకుడిని కోల్పోయిందని పలువురు అన్నారు. నరేష్ మృతదేహం వద్ద సర్పంచ్ మాద సుజాత రాజిరెడ్డి, సీనియర్ పాత్రికేయుడు కోరెం సుధాకర్ రెడ్డి, గ్రామ నాయకులు పూదరి నరేష్, పూదరి తిరుపతి, ముకిరాల పురుషోత్తం రావు, కత్తెరమళ్ల దేవయ్య, స్వామి, కుటుంబ సభ్యులు భాగ్య, వెంకటలక్ష్మి, జాన పట్ల సాగర్, సతీష్, వడ్ల రాజు, కత్తెరమల్ల కృష్ణ, రంజిత్ అబ్రహం, గరిగ బాలయ్య, మేక మల్ల శ్రీనివాస్, ఏసురత్నం తదితరులు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నరేష్ మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

